స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంఠేశ్వర్, మార్చి 28 : రాజీవ్‌యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. రూ. 4 లక్షల వరకు రుణం పొందవచ్చని పేర్కొన్నారు. రూ. 50 వేలలోపు విలువ చేసే యూనిట్‌కు వంద శాతం, రూ.లక్ష లోపు యూనిట్‌కు 90 శాతం, రూ. 2 లక్షల యూనిట్‌కు 80 శాతం, రూ. 4 లక్షల యూనిట్‌కు 70 శాతం సబ్సిడీ ఉంటుందని వివరించారు. ఏప్రిల్ 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కోసం..

జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తామని పేర్కొన్నారు. అర్హులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

2.1 కిలోల గంజాయి పట్టివేత

వినాయక్‌నగర్, మార్చి 28 : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ విలాస్, ఎస్సై సంధు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టుకున్నారు. ఖానాపూర్ శివారులో జన్నేపల్లి రోడ్డు రైల్వేగేట్ వద్ద తనిఖీలు చేపడుతుండగా నగరంలోని మాలపల్లికి చెందిన సోహెబ్‌ఖాన్ బ్యాగులో 2,100 గ్రాముల ఎండు గంజాయి లభించిందని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, బైక్, సెల్‌ఫోన్‌ను సీజ్ చేసి, సంబంధిత టౌన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు తెలిపారు. దాడుల్లో సిబ్బంది కిరణ్ కుమార్, గోపి, నర్సయ్య చారి, నీలిరాజు, సాగర్‌రావు, సుధీర్ పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకూ రూ.500 బోనస్ ఇవ్వాలి

పోతంగల్, మార్చి 28 : రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించాలని రైతులు కోరారు. ఈ మేరకు తహసీల్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అధికారులు ప్రజాప్రతినిధులు చెబుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం చేపట్టడం లేదని పేర్కొన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకొని, బోనస్ నష్టపోతున్నారని అన్నారు. సకాలంలో కాంటాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బజరంగ్, హనుమాండ్లు, అశోక్, గిరిధర్, రమేశ్, శంకర్, సురేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధన వైపు అడుగులు వేయాలి

ధర్పల్లి, మార్చి 28 : విద్యార్థులు పరిశోధన వైపు అడుగులు వేయాలని హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ వై.నాగేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'ఇంపార్టెంటెన్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ ఇన్ ప్రాజెక్టు రిపోర్టు రైటింగ్' అంశంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్‌రావు.. పరిశోధన ప్రణాళికను ఎలా తయారుచేయాలో వివరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి, అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రవిరాజు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, సంజీవ్, పద్మ, సరిత, రాంచందర్, సంధ్య పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్‌లో సీపీ సాయిచైతన్య బీసీ ఉపాధ్యాయ సంఘం డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. బీసీ ఉపాధ్యాయ సంఘం సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడంపై వారిని అభినందించారు. – ఖలీల్‌వాడి, మార్చి 28

సిద్ధాపూర్ రిజర్వాయర్ పనుల్లో వేగం పెంచాలి

అధికారులకు ప్రభుత్వ సలహాదారు పోచారం, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచన

కంఠేశ్వర్, మార్చి 28 : వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో రెవెన్యూ, ఫారెస్ట్, ఇరిగేషన్, ల్యాండ్ అండ్ సర్వే తదితర శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించి, సిద్ధాపూర్ రిజర్వాయర్ పనుల ప్రగతిపై సమీక్షించారు. సాగునీటి వసతి లేని తండాలు, అనేక గ్రామాలకు ఈ రిజర్వాయర్ వరప్రదాయినిగా నిలువనున్నదని, దీనిని దృష్టిలో పెట్టుకుని పనులను త్వరగా పూర్తి చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, డీఎఫ్‌వో వికాస్‌మీనా, కామారెడ్డి ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఎఫ్‌డీవో భవానీశంకర్, తహసీల్దార్లు, రెవెన్యూ ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

పంజాబ్ రైతులపై కేసులను ఎత్తివేయాలి

ధర్నా చేస్తున్న ఎస్‌కేఎం జిల్లా కమిటీ నాయకులు

ఖలీల్‌వాడి, మార్చి 28 : పంజాబ్ రైతులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ నాయకులు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులను కారుతో ఢీకొట్టిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూమన్న, గంగాధర్, సాయిరెడ్డి, గంగాధర్, సాయిలు, రాజన్న, శివ, సుధాకర్, శివరాజ్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న బ్యాంకు ఆర్ఎం మహేశ్వర్

కంఠేశ్వర్, మార్చి 28 : జిల్లాకేంద్రంలోని వినాయకుల బావి బ్రాంచ్ ఎస్‌బీఐలో సంకటి వరలక్ష్మికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు సంబంధించి రూ. 2 లక్షల బీమా చెక్కును ఆర్ఎం మహేశ్వర్ కోలేటి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఫైనాన్షియల్ మేనేజర్ రాజన్న, బ్రాంచ్ మేనేజర్ వినయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

- **ఇద్దరు పాత నేరస్తుల అరెస్ట్**

ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 28 : డిచ్‌పల్లి మండలంలోని నడ్పల్లి వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో గురువారం అర్ధరాత్రి చోరీకి యత్నించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై మహ్మద్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏటీఎంను పగులగొట్టే క్రమంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకోగా దొంగలు బ్యాంకు గోడ దూకి పారిపోయారు. సీఐ, ఎస్సై నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దాబాలు, రైల్వేస్టేషన్, బస్టాండ్, డిచ్‌పల్లిలోని అన్ని రూట్లలో వాహనాల తనిఖీ చేపట్టారు. కొన్నిగంటల్లోనే చోరీకి యత్నించిన వారిని పట్టుకొని, రుద్రబోయిన గణేశ్, నిమ్మబోయిన సురేశ్‌గా గుర్తించారు. వీరు గతంలో బైక్‌లతోపాటు ఇండ్లు, ఆలయాల్లో చోరీలు చేసిన కేసుల్లో జైలుకు వెళ్లివచ్చినట్లు గుర్తించారు. మాక్లూర్, ఇందల్వాయి, నిజామాబాద్, రామారెడ్డి, మెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో చోరీ చేసినట్లు వెల్లడించారు. నిందితుల నుంచి నాలుగు బైక్‌లు, రూ.12 వేల నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి

డిచ్‌పల్లి సొసైటీలో మాట్లాడుతున్న చైర్మన్‌రాంచందర్‌గౌడ్

ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 28 : డిచ్‌పల్లి సొసైటీ పరిధిలోని నడ్పల్లి, దూస్‌గాం, లింగసముద్రం, కోరట్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సంఘాలకు కేటాయించారని, రైతులు మాత్రం సొసైటీ ద్వారా కొనుగోలు చేసేలా తీర్మానం చేయాలని విన్నవించినట్లు సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్ తెలిపారు. డిచ్‌పల్లి సొసైటీలో శుక్రవారం మహాజన సభలో ఆయన మాట్లాడారు. రూ.2 లక్షల రుణమాఫీ అర్హులకు వర్తింపజేయాలన్నారు. డిచ్‌పల్లి ఖిల్లా సొసైటీ, బర్దిపూర్ సొసైటీల్లో ఆయా చైర్మన్ల అధ్యక్షతన మహాజన సభలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్లు తారాచంద్‌నాయక్, రామకృష్ణ, వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్నగంగారాం, డైరెక్టర్లు నర్సింహులు, రమేశ్, హరిచంద్, గంగారెడ్డి, సంతోష్, శ్యాంసన్, సీఈవోలు కిషన్, నాగరాజు, సాయిలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

కోటగిరి, మార్చి 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎత్తొండ సహకార సంఘం పరిధి రైతులు తీర్మానం చేశారు. ఎత్తొండ విండో మహాసభను చైర్మన్ రామదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్యేకాధికారి అంబర్‌సింగ్ పర్యవేక్షణలో సమావేశం జరిగింది. పలు అంశాలపై తీర్మానం చేశారు.

ఆర్మీకి ఎంపికైన కవలలు

ఇందల్వాయి, మార్చి 28 : మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన గంగారాం–మల్లవ్వ దంపతుల కుమారులు రామ్, లక్ష్మణ్ (కవలలు) ఆర్మీకి ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. గతేడాది ప్రయత్నించినా ఒక పాయింట్ తేడాతో ఎంపిక కాలేకపోయామని, ప్రస్తుతం ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. వారిని గ్రామస్తులు శుక్రవారం అభినందించారు.

నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు

ఖలీల్‌వాడి, మార్చి 28 : జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే స్కూళ్లపై నోటీసులు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రస్తుతం ఒంటి పూట బడులకు బదులుగా రెండు పూటలు నడుపుతున్నారని ఫిర్యాదులు అందాయని, నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి, మార్చి 28 : మండలకేంద్రంలో అక్షయ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నుంచి కుట్టుమిషన్, మగ్గం శిక్షణ ఉచితంగా అందజేస్తున్నామని, మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కో–ఆర్డినేటర్ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 42 ఏండ్ల వయస్సు ఉన్న వారు ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఇందల్వాయి, మార్చి 28 : మండలంలోని తిర్మన్‌పల్లి ప్రభ్వు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా ఉప వైద్యాధికారి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ శుక్రవారం తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి, వంట చేసే వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుశాంత్‌రెడ్డి, ఆరోగ్య విస్తీర్ణాధికారి వై.శంకర్, ఆరోగ్య కార్యకర్త శారద, హెచ్ఎం శ్రీనివాస్, ఆనంద్ ఉన్నారు.

ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్‌పై వర్క్‌షాప్

ఖలీల్‌వాడి, మార్చి 28 : నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్ అంశంపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే కలిగే ప్రయోజనాలపై వివరించారు. రాత నైపుణ్యంపై అవగాహన కల్పించారు. కార్యశాల సమన్వయకర్త, ఆంగ్ల శాఖాధిపతి గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షుడిగా సాయారెడ్డి

వినాయకనగర్, మార్చి 28 : నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది మామిళ్ల సాయారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు వెంకటేశ్వర్, ఆర్ఎస్ఎల్ గౌడ్ తెలిపారు. సాయారెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో అధ్యక్ష ఎన్నికను ధ్రువీకరించినట్లు తెలిపారు. ఇతర స్థానాలకు నామినేషన్లు వచ్చాయని, వాటికి ఏప్రిల్ 11న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

కోటగిరి మాజీ ఎంపీపీ మోరే సులోచనా కిషన్‌ను బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. సులోచనకు ఇటీవల సర్జరీకావడంతో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. – కోటగిరి, మార్చి 28

నగరంలో సీపీ అర్ధరాత్రి పర్యటన

వినాయక్‌నగర్, మార్చి 28 : నగరంలోని పలు ప్రాంతాల్లో సీపీ సాయి చైతన్య గురువారం అర్ధరాత్రి పర్యటించారు. రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లింలు నిర్వహిస్తున్న వ్యాపారాలు, ప్రార్థనలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. బర్కాత్‌పుర, గాజుల్‌పేట్, హైమదీ బజార్, బోధన్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, వ్యాపారులతో పాటు ముస్లిం మతపెద్దలతో మాట్లాడారు.

సంక్షిప్తంగా...

- **చలివేంద్రం ప్రారంభం** - ధర్పల్లి, మార్చి 28 : మండల కేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది శ్యామేందర్, గంగాధర్, రాజేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.
- **ఉపాధిహామీ పనుల పరిశీలన** - ధర్పల్లి, మార్చి 28 : మండల కేంద్రంతోపాటు గోవింద్‌పల్లి, ఇందిరానగర్ తండా, మోబిన్‌సాబ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలీలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు.
- **వక్ఫ్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలి** - వర్ని, మార్చి 28 : కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వర్నిలో ముస్లిములు శుక్రవారం నిరసన తెలిపారు. జామా మసీదు ఎదుట చేతికి నల్ల రిబ్బన్ ధరించి మతపెద్దల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.
- **చందూర్‌లో గ్రామసభ**- చందూర్, మార్చి 28 : మండలకేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలపై చర్చించారు. త్వరలో నిర్వహించే ఎల్లమ్మ జాతర, తైబజార్ వేలంపై నిర్ణయాలు తీసుకున్నారు. వీడీసీ చైర్మన్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పలు సంఘాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి** - ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 28 : సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం టీయూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. టీయూలో 15 ఏండ్ల నుంచి పనిచేస్తున్నామని, సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ సమానపనికి సమాన వేతనం అమలుకావడం లేదని పేర్కొన్నారు. సరైన వేతనం అమలుచేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు.
- **సీసీ కెమెరాలు ప్రారంభం** - సిరికొండ, మార్చి 28 : మండలంలోని న్యావనంది గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో రూ.లక్షతో ఏర్పాటుచేసిన 10 సోలార్ సీసీ కెమెరాలను ధర్పల్లి సీఐ భిక్షపతి శుక్రవారం ప్రారంభించారు. ఎస్సై రాము అవగాహన మేరకు ఏర్పాటుచేసినట్లు గ్రామస్తులు తెలిపారు.
- **క్రీడాదుస్తుల అందజేత** - జక్రాన్‌పల్లి, మార్చి 28 : మండలంలోని పడకల్ జడ్పీహెచ్ఎస్‌లో 1999–2000 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు 150 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులతో పాటు పాఠశాలకు రూ.20 వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, లింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- **జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ** - ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 28 : డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్‌లో జీపీ భవన నిర్మాణం కోసం నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ నాయకులు కంచెట్టిగంగాధర్, పోలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సయ్య, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- **మొబైల్ ఫోన్ల అప్పగింత** - ఇందల్వాయి, మార్చి 28 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు ఇటీవల తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. బాధితులకు మొబైల్‌ఫోన్లను ఎస్సై మనోజ్‌కుమార్ శుక్రవారం అందజేశారు.
- **ఘనంగా ఉగాది కవి సమ్మేళనం** - సుభాష్‌నగర్, మార్చి 28 : జిల్లా కేంద్రం రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉన్న గీతాభవనంలో శబ్ద తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఉగాది ప్రాముఖ్యతను కవులు కవి దారం గంగాధర్, షేర్ల దయానంద్ వివరించారు. తొగర్ల సురేశ్, బాలకవి అభిలాష్ శర్మ కవితాగానం చేయగా.. వారిని సన్మానించారు.

గ్రంథాలయానికి మైక్ సెట్ వితరణ

నవీపేట, మార్చి 28: నాళేశ్వర్ వివేకానంద గ్రంథాలయం కోసం యూత్ విభాగ్ సభ్యులకు బినోలా సొసైటీ చైర్మన్, ఎమ్మెల్సీ కవిత వీరాభిమాని మగ్గరి హన్మాండ్లు శుక్రవారం మైక్‌సెట్‌ను అందజేశారు. చైర్మన్‌ను యువకులు సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి రొయ్యల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
నామ్‌దేవ్‌వాడ శాఖ (32770)
6-13-209 (గ్రౌండ్ ఫ్లోర్), శివాజీ చౌక్ రోడ్, నామ్‌దేవ్‌వాడ, శ్రద్ధానంద్ గంజ్ సమీపాన, నిజామాబాద్-503 001.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నామ్‌దేవ్‌వాడ శాఖ** (32770) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 31-10-2024 నాటికి **రూ.11,93,282.30 (పదకొండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) + ABPTL ఖాతాలో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు: **1. శ్రీ ఆకుల శ్రీనివాస్ తండ్రి శ్రీ ఆకుల రాజలింగం,** ఇం.నెం. 4-4-58/82, ఆర్‌పి రోడ్, అంబర్‌పేట్, నిజామాబాద్, తెలంగాణ-503001, **2. శ్రీమతి పుట్టకోట ఉర్మిళ తండ్రి పుట్టకోట గంగాధర్,** ఇం.నెం.8-36-147/1, అంబేద్కర్ కాలనీ, నిజామాబాద్, తెలంగాణ-503002 వారిని కోరుతూ 02-11-2024 తేదీగల డిమాండ్ నోటీసులు జారీచేశారు.

రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **25.03.2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31-10-2024 నాటికి **రూ.11,93,282.30 (పదకొండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నామ్‌దేవ్‌వాడ శాఖ** (32770) చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజామాబాద్, అంబర్‌పేట్ వద్ద గల బ్లాక్ నెం.4, వార్డ్‌నెం.4లో, విస్తీర్ణం 15.77 చ.గజాలు లేదా 13.18 చ.మీటర్లు లేదా 141.93 చ.అ., ఆర్‌సిసి రూఫ్డ్ ప్లింత్ ఏరియా 135.00 చ.అ., మున్సిపల్ నెం.4-4-61 పార్ట్ కలిగిన, ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ఎ.శివప్రసాద్ అదే ఇంటి భాగం, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: కామన్ లేన్, పడమర: ఎ.నర్సింగ్ రావు ఇల్లు.

పైన తెలిపిన ఆస్తి **శ్రీ ఆకుల శ్రీనివాస్ తండ్రి శ్రీ ఆకుల రాజలింగం** కు చెందినది మరియు ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టి.

ప్రచురణ తేది: 29-03-2025 — అధీకృత అధికారి
ప్రదేశం: నిజామాబాద్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది
★నేను ఎన్.ప్రణీత్‌కుమార్ తండ్రి ఎన్.ఇసయ్య, R/o. ఇ.నెం.4-77/3, గ్రా|| & మం|| డిచ్‌పల్లి, జి|| నిజామాబాద్ నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2469/2006 గల దానిని తీసుకొని కామారెడ్డి ఎక్స్ రోడ్ నుండి గాంధారికి ప్రయాణిస్తున్న సమయంలో ఎక్కడో పడిపోయింది కావున దొరికినవారు ఈ నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్: 8897915144
NTZ-338571

CHANGE OF NAME
★I, A.SATHYANARAYANA (Old name) S/o. ALUVALA POTHANA RAO, R/o. H.No.1-38/1/A, Vill: Madhapur, Mdl: Makloor, Dist. Nizamabad, T.G. have change my Surname/Name as ALUVALA SATHYANARAYANA RAO (New name) S/o. ALUVALA POTHANA RAO
NTZ - 338422

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న కేజీ రాంచందర్

మోర్తాడ్, మార్చి 28: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కేజీ.రాంచందర్ అన్నారు. భీమ్‌గల్ మండలం గంగరాయి గ్రామంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సంయుక్త కమిటీ జనరల్ బాడీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కట్ట రమ కోరారు. సమావేశానికి ముందు అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సెక్రటేరియట్ సభ్యుడు వి.ప్రభాకర్, నాయకులు దేవరాం, రామకృష్ణ, ముత్తెన్న, సురేశ్, రమేశ్, కిషన్, రాజేశ్వర్, పరమేశ్, ప్రకాశ్, సురేశ్, నరేందర్, అనిల్, దామోదర్, బాబన్న, రమ, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంబర్లు లేని ఇండ్లకు పన్ను ఎలా చెల్లించాలి?

ఆర్మూర్‌టౌన్, మార్చి28: పట్టణంలోని టీచర్స్ కాలనీ కెనాల్ సరిహద్దులో నివాసం ఉంటున్న ప్రజలు మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. తాము కాల్వ సరిహద్దులో షెడ్లు వేసుకొని నివసిస్తున్నామని, తమ ఇండ్లకు మున్సిపల్ నుంచి ఇంటి నంబర్లు కూడా కేటాయించలేదని అన్నారు. తమ పేరున బిల్లులు అందిస్తే పన్నులు చెల్లిస్తామని అన్నారు. తమ పేరున లేని ట్యాక్సులు ఎలా చెల్లించాలని కమిషనర్ రాజును ప్రశ్నించారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

మోర్తాడ్, మార్చి 28: భీమ్‌గల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సతీశ్, ప్రోగ్రాం అధికారి పడిగెల సుదర్శన్ ప్రారంభించారు. మొదటిరోజు జాగిర్యాల్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీసీ కెమెరా నిఘాలో మున్సిపల్

ఆర్మూర్‌టౌన్, మార్చి28: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 29 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం తెలిపారు. ఆయా సెక్షన్ల వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మొరం ట్రాక్టర్లు పట్టివేత

ఏర్గట్ల,మార్చి 28: బట్టాపూర్ శివారు నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఏర్గట్ల శివారులో అక్రమంగా మొరం తవ్వి తరలించేందుకు సిద్ధంగా ఉన్న నాలుగు ట్రాక్టర్లు, పొక్లేన్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఏఎస్సై లక్ష్మణ్ నాయక్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

శక్కర్‌నగర్, మార్చి 28: ఎయిడ్స్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవీ కౌన్సిలర్ డాక్టర్ రాజన్న సూచించారు. శుక్రవారం బోధన్‌లోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కరెస్పాండెంట్ శ్రీనివాస రాజు ప్రిన్సిపాల్ ఓంకార్, కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

బోధన్, మార్చి 28: బోధన్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం నిర్వహించిన బోధన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సభను బోధన్‌లో మహాలక్ష్మి కల్యాణ మండపంలో సొసైటీ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. సొసైటీ సీఈవో ఉమాకాంత్ దేశ్‌ముఖ్ వార్షిక నివేదికను సమర్పించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోధన్ రూరల్, మార్చి 28: బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గిర్దవర్ గంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, వైస్ చైర్మన్ తిరుమలేశ్, పాలకవర్గ సభ్యులు పాల్గన్నారు.

శరీరదాన బిల్లు ఆమోదంపై హర్షం

బోధన్, మార్చి 28: అఖిల భారత శరీర, అవయవదాతల సంఘం, తెలంగాణ శరీర, అవయవ దాతల సంఘం ఎంతో కాలంగా చేసిన కృషి ఫలితంగా శాసనసభలో శరీర, అవయవదానానికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందడం సంతోషకరమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కాత్రగడ్డ భారతి అన్నారు. బోధన్ పట్టణంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో అవయవ దాతల సంఘం ప్రతినిధులు బాలగంగాధర్‌రావు, మంజులావాణి పాల్గొన్నారు.

44వ జాతీయ రహదారి పరిశీలన

జాతీయ రహదారి 44ను పరిశీలిస్తున్న సీపీ సాయి చైతన్య

ఆర్మూర్‌టౌన్, మార్చి28: పెర్కిట్ చౌరస్తా, పెర్కిట్ చౌరస్తా నుంచి వెళ్లే జాతీయ రహదారి 44ను సీపీ సాయి చైతన్య ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.

'పదెకరాల రైతుకూ రైతు భరోసా ఇవ్వాలి'

నవీపేట,మార్చి 28: రాష్ట్ర ప్రభుత్వం పదెకరాల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని విండో సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాగేపూర్ విండో మహాజనసభ చైర్మన్ శైలేశ్ కుమార్ అధ్యక్షన నిర్వహించారు. సభ్యుల ఆమోదం మేరకు పలు తీర్మానాలను ప్రవేశ పెట్టారు. పంట రుణాలు రెండు లక్షల పైన ఉన్న రైతులకు వెంటనే మాఫీ చేయాలని, గోదాంల మరమ్మతును చేపట్టాలని ఏకీగ్రీవ తీర్మానం చేశారు. విండో సీఈవో వార్షిక నివేదికను చదివి వినిపించారు.

బాల్య వివాహం నిలిపివేత

ఆర్మూర్‌టౌన్, మార్చి28: పెర్కిట్‌కు చెందిన బాలిక వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు గురువారం రాత్రి నిలిపివేశారు. పెర్కిట్‌లో 10వ తరగతి చదువుతున్న బాలికకు తల్లిదండ్రులు వివాహం నిశ్చయించారు. స్థానికులు 1089 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇచ్చారు. ఐసీడీఎస్ అధికారులు జోష్న, షీటీం సభ్యులు పెర్కిట్‌కు చేరుకొని తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.18 ఏండ్లు నిండిన తరువాత వివాహం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది శ్రీదేవి, తార తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగొద్దని భార్య మందలించడంతో రైతు ఆత్మహత్య

నవీపేట, మార్చి 28: మద్యం తాగవద్దని భర్తను భార్య మందలించడంతో ఓ రైతు మద్యం మత్తులో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. నందిగామకు చెందిన రైతు కర్రోల్ల పోశెట్టి(43)కి భార్య రోజ, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ఇటీవల రైతు భరోసా డబ్బులు రావడంతో పోశెట్టి రోజూ మద్యం తాగుతున్నాడు. దీంతో భార్య గొడవకు దిగడంతో పోశెట్టి ఈనెల 26న రాత్రి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం గ్రామ సమీపంలో కొత్తకుంట చెరువులో మృతదేహం లభ్యమైంది. భార్య కర్రోల్ల రోజా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పలువురికి ఒక రోజు జైలు శిక్ష

బోధన్ రూరల్ , మార్చి 28: పేకాట కేసులో పట్టుబడిన 8 మందికి న్యాయస్థానం ఒక రోజు శిక్ష విధించినట్లు బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈనెల 24న సాలూర శివారులో పేకాడుతూ వీరు పట్టుబడగా శుక్రవారం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున జరిమానావిధించినట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

- **నిధులు మంజూరు**- ఆర్మూర్‌టౌన్, మార్చి28: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి రూ.60 లక్షల నిధులు మంజూరైనట్లు అంకాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌డీఎఫ్ నుంచి ఐదు కుల సంఘాలకు రూ.20లక్షలు, సీఆర్ఆర్ ఎస్ఈపీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు రూ.30 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా దక్షిణ ముఖ హనుమాన్ ఆలయ సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు.
- **వేలం వాయిదా** - బాల్కొండ, మార్చి 28: కనీస ధర రానందున బాల్కొండ సంత వేలం వాయిదా వేసినట్లు జీపీ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 29న ఉదయం 10.30గంటలకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఎవరైనా ఉంటే ఉదయం 10లోగా రూ.50 వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.
- **దీర్ఘకాలిక సెలవుపై మెండోర తహసీల్దార్** - మెండోరా, మార్చి 28: స్థానిక తహసీల్దార్ సంతోష్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. వెల్గాటూర్‌లో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న తహసీల్దార్‌పై అధికార పార్టీ నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో ఆయన సెలవుపై వెళ్లినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.
- **చలివేంద్రం ప్రారంభం**-మోర్తాడ్, మార్చి28: పాలెం గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో తిరుమల శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్, కార్యదర్శి సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు**- మోర్తాడ్, మార్చి28: నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని, నర్సరీలోని మొక్కలకు ప్రతిరోజూ రెండుసార్లు నీటిని పట్టించాలని భీమ్‌గల్ ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. భీమ్‌గల్ మండలం కారెపల్లి గ్రామంలో నర్సరీ, ఎన్ఆర్ఈజీఏలో కోళ్లఫారం నిర్మాణం, అంగన్‌వాడీకేంద్రం, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు.
- **నిరసన** - శక్కర్‌నగర్, మార్చి 28: పంజాబ్, చండీగర్ రాష్ట్రాల్లో రైతులపై పోలీసుల అణిచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఆ సంఘం నాయకుడు మల్లేశ్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడు పడాల శంకర్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.
- **మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి**- మోర్తాడ్, మార్చి 28: మాదకద్రవ్యాల నియంత్రణకు తమవంతు కృషి చేస్తామని భీమ్‌గల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సభ్యులు జలంధర్‌రెడ్డి, భూమన్న, శంకర్ అన్నారు. కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సతీశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.
- **నాగాపూర్‌లో పశువైద్య శిబిరం**- మోర్తాడ్, మార్చి 28: కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలో కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, పశువైద్యాధికారులు రాజశేఖర్, వసంత్, గౌతంరాజు, సిబ్బంది, డైరెక్టర్లు పాల్గొన్నారు.
- **విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి**- వేల్పూర్, మార్చి 28: విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పడిగెల్ గ్రామంలో సబ్‌స్టేషన్ కమిటీ సభ్యులు ట్రాన్స్‌కో ఆర్మూర్ డివిజనల్ ఇంజినీర్ పివి.రాజేశ్వర్‌రావుకు శుక్రవారం వేల్పూర్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంగోళ్ల రవీందర్ యాదవ్, దొడ్డికింది రాజేందర్, కొట్టాల శ్రీనివాస్, బొంకూర్ వేణు తదితరులు పాల్గొన్నారు.
- **అపార్ ఐడీని పూర్తి చేయాలి** - శక్కర్‌నగర్, మార్చి 28: బోధన్ అర్బన్, రూరల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్లు ఈనెలాఖరులోగా అపార్ ఐడీని వందశాతం పూర్తి చేయాలని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని డిప్యూటీ డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్లకు ఎంఈవో పలు సూచనలు చేశారు.
- **మొరం రోడ్డు పనులు ప్రారంభం** బోధన్ రూరల్, మార్చి 28: సాలూర మండలంలోని హున్సా గ్రామంలో శుక్రవారం మొరం రోడ్డు పనులను ఏఎంసీ ఇన్‌చార్జి చైర్మన్ చీల శంకర్ ప్రారంభించారు. పీఆర్ఏఈ లిఖిత పాల్గొన్నారు.